# భరణి నక్షత్రము

భరణి నక్షత్రము 4 పాదములు, మేషరాశి యందు 13 భాగల 20 లిప్తల నుండి 26 భాగల 40 లిప్తల వరకు ఉండును.

మొదటి పాదము 13.20 నుంచి 16. 40 - లీ

రెండవ పాదము 16. 40 నుంచి 20. 00 - లూ

మూడవ పాదము 20. 00 నుంచి 23. 20 - లే

నాలుగవ పాదము 23. 20 నుంచి 26. 40 - లో

2. జనన సమయ దశాధిపతి - శుక్ర
3. నక్షత్ర రాశ్యాధిపతి - కుజుడు/అంగారకుడు
4. నక్షత్ర గణము - మనుష్య గణము
5. నాడి - మధ్య నాడి
6. ఇది సవ్య నక్షత్రము
7. స్త్రీ జాతి నక్షత్రము
8. అదృష్ట వారము - గురువారము
9. అదృష్ట దిశ - తూర్పు
10. అదృష్ట రంగు - తెలుపు
11. ఉంగరము ధరించ వలసిన రాయి - పుష్య రాగము
12. అదృష్టపు సంఖ్యలు - 3, 12, 30
13. దురదృష్టపు సంఖ్యలు - 5, 14, 23
14. శుభ నక్షత్రములు - అశ్విని, పునర్వసు, ఉత్తర, చిత్త , విశాఖ, ఉత్తరాషాడ, ధనిష్ఠ, పూర్వాభాద్ర.
15. చెడు నక్షత్రములు - రోహిణి, పుష్యమి, ఆశ్లేష అనూరాధ, జ్యేష్ట, ఉత్తరాభాద్ర, రేవతి, మిగిలిన నక్షత్రములు సామాన్యము.

sakalapoojalu

# భరణి నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు

ఈ నక్షత్రము 1, 2, 4, పాదములు సామాన్య శాంతి, 3వ పాదమున పుత్ర జననమైన శిశువునకు, తండ్రికిని, పుత్రికా జననమైన శిశువునకు, తల్లికిని దోషము. ఈ దోషము 27 రోజుల వరకు ఉండును.

ఈ నక్షత్రము నందు జన్మించిన బాలురు విద్వాంసుడు, ఆరోగ్యవంతుడు, సత్యమును పలుకును, బుద్ధి కుశలత కలవాడు, శాస్త్రములను ఎరిగినవాడు, సౌందర్య వంతుడు, ధృడవ్రతుడు , అనుకున్న పనులు త్వరగా నెరవేర్చే గుణము కలిగి ఉండును. త్వరగా అందరితో కలిసి పోయే తత్వమూ, ప్రజారంజకులు, సంగీత ప్రియులు, ధనవంతులు, గుణవంతులు, ధాతు పుష్టి కలవారు, 19 సంవత్సరముల నుండి లోక వ్యవహారములు తెలిసికొనును, 23 సంవత్సరములో స్థిరమైనవృత్తిలో నుందురు. 26 సంవత్సరముల నుండి 40 సంవత్సరముల వరకు సామాన్యమైన యోగదాయకముగా నుండును. 41 సంవత్సరముల నుండి 53 సంవత్సరముల వరకు అభివృద్ధి బాగుగా ఉండును.

స్త్రీ సుఖాపేక్ష కలవారు, తనకు ఇష్టమైన వారియింట తనువును వాడులుడురు. భూ, గృహ వసతులు కలిగి వుందురు. ఓర్పు తక్కువ, బాల్యమునందు నీటి గండము కలుగును,

1వ పాదము: స్థిర చిత్తులు శత్రు రహస్యములు బయట పెట్టగలరు, పౌరుషవంతులు, బాల్యము అన్య ప్రదేశము నందు లేక ఇతరుల పోషణలో ఉండును, 20 సంవత్సత్సరముల నుండి నీటి నియమములతో మెలగెదరు, మధ్య రకమైన సంపాదన పరులు, 25 నుండి 30 సంవత్సరముల వరకు ఎక్కువ ధనార్జన చేయుదురు. తల్లితండ్రుల యందు భక్తి కలవారు, 40 సంవత్సరముల నుండి ఆచార వ్యవహారములు పాటింతురు.

2వ పాదము: సంపన్నుడు, నీతినియమములు తెలిసినవాడు, మంచి చెడులు సమానముగా అనుభవించు వాడు, 14 సంవత్సరములో విద్యా ఆటంకములు, 21 సంవత్సరములో స్త్రీలతో పరిచయము, ఆధ్యాత్మిక విషయము లందు దృష్టి తండ్రి వైపు వారిని గౌరవింతురు.

3వ పాదము: మంచి విగ్రహము కలవారు, తెలివి తేటలు, దైవ భక్తి కలవారు, 21 సంవత్సరము అధికార ప్రాప్తి, 26 సంవత్సరములు సత్కర్మలు చేయుదురు.

4వ పాదము: కఠిన స్వభావులు, పగసాధించు వాడు, గర్విష్టి, పెద్దలను నిందించును. వంశాచారములు విడనాడును, సామాన్య విద్యార్జన చేయును, 17 సంవత్సరముల నుండి 21 స|| వరకు అభివృద్ధి కనిపించదు. తీపి వస్తు వులయందు ఇష్టత, అధికారుల వలన భయము లేనివాడు. గుణవతి అయిన భార్య లభించును.

స్త్రీలకూస్వంత భావములు తక్కువ, ఇతరుల మీద ఆధారపడక తప్పదు, వీరికి మానసిక భాదలు తీవ్రముగా వుంటాయి. ఆరోగ్యము అంతంత మాత్రము, కోపము ఎక్కువ, కాని ఎక్కువ సేపు వుండదు, వీరికి తెల్లని దుస్తు లనినప్రీతి వీరు దయార్ధ హృదయులు.

భరణి నక్షత్రము నందు జన్మించిన వదూవరులకు వివాహము మధ్యము. భరణి నక్షత్రము నందు జన్మించిన స్త్రీకిపుష్యమి, అనూరాధ నక్షత్రములందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

sakalapoojalu